Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 115 | Saturday 05.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి : 6 | సంచిక : 115 | శనివారం 05. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

## న్యాయం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు...

# ఒక చారిత్రాత్మక అడుగు

### దేవుని ఆస్తి దోచుకోవడం దేశ ద్రోహం కంటే ఎక్కువ..



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ఆమోదం పొందడం కేవలం పార్లమెంటరీ విజయం కంటే ఎక్కువ ప్రతిబింబిస్తోందని ఇది న్యాయం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు ఒక చారిత్రాత్మక అడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో.. ఎన్డీయే పరిపాలన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుందన్నారు. సంవత్సరాలుగా, వక్ఫ్ బోర్డుల కార్యకలాపాల గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. వక్ఫ్ బోర్డు సవాళ్లను పరిష్కరించడం, పారదర్శకతను పెంచడం, వక్ఫ్ ప్రయోజనాలు పేద ముస్లింలకు చేరేలా చూడటం, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించడం వైపు ఈ సవరణ ఒక ముఖ్యమైన అడుగు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై ఏకపక్ష నిర్ణయం కాకుండా, ఈ బిల్లును లోక్‌సభలో దాదాపు 12 గంటలు, అలాగే రాజ్యసభలో దాదాపు 14 గంటలు పూర్తిగా చర్చలు జరిగాయని, ప్రతిపక్షాలు లేవనెత్తిన మిగతా 2 లో

## చంద్రబాబు చేతిలో...

# షర్మిల కీలుబొమ్మ

### : మాజీ మంత్రి రోజా

నిర్దోషులను షర్మిల బలి చేయాలనుకుంటోంది: రోజా
వివేకాను చంపామన్న వారిని అప్రూవర్లుగా మార్చారని విమర్శ
జగన్ ను ఇబ్బంది పెట్టడమే షర్మిల లక్ష్యమని మండిపాటు



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఒకరిపై పెంచుకున్న అసూయ, ద్వేషంతో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతిలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల కీలుబొమ్మగా మారారని మాజీ మంత్రి రోజా విమర్శించారు. వివేకాను తామే చంపామని చెప్పుకున్న అసలు హంతకులను అప్రూవర్లుగా మార్చారని... వారికి బెయిల్ వచ్చేలా చేసి, నిరంతరం కాపాడుతూ, టీవీల్లో వారిని హీరోలుగా చూపిస్తున్నారని మండిపడ్డారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే వివేకా హత్య మిగతా 2 లో

## సచివాలయంలో...

# అగ్ని ప్రమాదం...

ప్రమాదస్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు
సచివాలయంలోని రెండో బ్లాక్‌లో అగ్ని ప్రమాదం
బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో చెలరేగిన మంటలు
ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం




హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీ సచివాలయంలోని రెండో బ్లాక్‌లో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రెండో బ్లాక్‌లో బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాదస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే, ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలను ముఖ్యమంత్రికి సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, జీఏడీ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా, ఫైర్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ వివరించారు. ఈ సందర్భంగా ప్రమాదం ద్వారా మిగతా 2 లో

## తనకు ఒక్క ఆస్తి కూడా...

# ఇవ్వలేదు : షర్మిల



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ ::** తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సరస్వతి పవర్ షేర్ల ఎంవోయూపై జగన్ స్వయంగా సంతకాలు చేశారని చెప్పారు. ఇప్పటి వరకు ఒక్క ఆస్తి కూడా తనకు జగన్ ఇవ్వలేదని తెలిపారు. తమ తల్లి విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను జగన్ గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చారని... ఇచ్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని పట్టుబడుతున్నారని మండిపడ్డారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కన్నతల్లిపై కేసు వేసిన కొడుకుగా, మేనల్లుడు, మేనకోడలు ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డివంటి మిగతా 2 లో

## ఏపీలో నామినేటెడ్...

# పదవుల పండగ




అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీలో నామినేటెడ్ పదవుల కేటాయింపు కొనసాగుతోంది. అందులోభాగంగా 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల పేర్లను ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఈ ఏఎంసీ ఛైర్మన్ పదవుల్లో 31 టీడీపీ, మిగతా 2 లో

## మంగళగిరిలో ఏ సమస్య లేకుండా...

# చూసుకుంటాం...

### మంగళగిరి అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ కీలక నిర్ణయం



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో 'మన ఇల్లు - మన లోకేష్' కార్యక్రమం చేపట్టారు. రెండో రోజు శాశ్వత ఇంటి పట్టాలను విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అందజేశారు. ఇవాళ్టి నుంచి 12వ తేదీ వరకు నియోజకవర్గంలో 'మన ఇల్లు - మన లోకేష్' కార్యక్రమం జరుగనుంది. పేదలకు స్వయంగా శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి నారా లోకేష్ పంపిణీ చేస్తున్నారు. యర్రబాలెం గ్రామానికి చెందిన 248మందికి శాశ్వత ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. మధ్యాహ్నం నుంచి నీరుకొండ గ్రామానికి చెందిన 99మందికి, రత్నాల మిగతా 2 లో





## నాడు మాట ఇచ్చాడు..

# నేడు నెరవేర్చాడు..!

### నారా లోకేష్ కు లబ్ధిదారుల కృతజ్ఞతలు

మంగళగిరి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** నాడు మాట ఇచ్చాడు.నేడు ప్రభుత్వం వచ్చిన పది నెలల్లోనే ఇచ్చిన మాట మంత్రి నారా లోకేష్ నెరవేర్చాడు. గత ఎన్నికలలో మంగళగిరి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా నియోజకవర్గం అధికారంలోకి వచ్చిన ఏడాది లోగా పట్టాలు పంపిణీ చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. నేడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం పది నెలల లోగానే ఇచ్చిన మాట నెరవేర్చుకుని ప్రజల మన్ననలను పొందారు. దీనితో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమకు పట్టాలు అందజేస్తున్న మంత్రి నారా లోకేష్ కు, కూటమి ప్రభుత్వానికి మిగతా 2 లో

## సాగునీటి సమస్యకు....

# శాశ్వత పరిష్కారం చూపాలి

### ఇరిగేషన్ అధికారులతో హరీశ్‌రావు సమీక్ష..



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఈసారి యాసంగి పంటకు సాగునీటి ఇబ్బందులు తలెత్తాయని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. అధికారుల సమన్వయంతో తాత్కాలిక కాల్వ ఏర్పాటు చేయడం వల్ల కొంత ఇబ్బందులు తొలిగాయని పేర్కొన్నారు. వచ్చే యాసంగి పంట వరకు శాశ్వతంగా కాలువను ఏర్పాటు చేయాలని.. అందుకు తగిన ప్రణాళిక చేపట్టాలని సూచించారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలం మిగతా 2 లో

# సంపాదకీయం

## వక్ఫ్ సవరణలకు మోక్షం

వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ లో ఆమోదం లభించింది. సుదీర్ఘ చర్చలు, వాదనల తర్వాత కేంద్రం ప్రవేశపెట్టిన ఈ బిల్లున బుధవారం దిగువసభ ఆమోదించగా ఎగువ సభ గురువారం ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. రాజ్యసభలో ఈ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశ పెట్టి చర్చ ప్రారంభించారు. కొందరు విపక్ష ఎంపీలు బిల్లుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి సభకు వచ్చారు. అయితే.. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని, ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీసేలా నిబంధనలు ఈ బిల్లులో లేవని కేంద్ర మంత్రి చెప్పారు.సంక్లిష్టతలను తొలగించి, పారదర్శకత తీసుకురావడమే ప్రభుత్వం ఉద్దేశ్యమని అన్నారు. దీంతో పాటు.. వక్ఫ్ ఆస్తులకు సాంకేతికతను ప్రవేశపెట్టి.. బోర్డు పనితీరు మెరుగుపరుస్తామని చెప్పారు. అసలు ఈ బిల్లుకు, మతానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు కిరణ్ రిజూజు. 2004లో 4.9 లక్షలుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు ఇప్పుడు 8.72 లక్షలకు పెరిగాయని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు నెరవేర్చని లక్ష్యాలను తాము నెరవేర్చడానికే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారాయన. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ కూర్పుపై వ్యక్తమవుతున్న అనుమానాలకు కూడా ఆయన సమాధానం ఇచ్చారు. ముస్లిమేతరులు ఎక్కువమంది ఉంటారనే భయం అవసరం లేదని చెప్పారు.వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ముస్లింలను లక్ష్యంగా చేసుకొని సమాజంలో మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి బీజేపీ ఈ బిల్లు తెచ్చిందని ఆరోపించింది. జేపీసీలో ప్రతిపక్షాలు చేసిన ఏ ఒక్క సిఫార్సును ఈ బిల్లులో ఎందుకు పెట్టలేదని నిలదీసింది కాంగ్రెస్ పార్టీ. ముస్లింలను ద్వితీయశ్రేణి పౌరులుగా మార్చడమే ఈ బిల్లు ఉద్దేశ్యమని ఆరోపించింది. వక్ఫ్ బిల్లు ద్వారా ముస్లింలను విభజించడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. దేశంలో నెలకొన్న మతసామరస్యాన్ని దెబ్బతీయవద్దని మల్లిఖార్జున్ ఖర్గే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు.వక్ఫ్ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. ఆ తర్వాత అక్కడ కూడా ఆమోదం పొందింది. దీంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించినట్టు అయింది. రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది.వక్ఫ్ సవరణ బిల్లుపై రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ముస్లింలను అణగదొక్కడం, వారి వ్యక్తిగత చట్టాలు, ఆస్తి హక్కులను ఆక్రమించుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఈ బిల్లు ముస్లింల హక్కులను కాలరాయడానికి వినియోగిస్తున్న ఆయుధంలా ఉందని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, దాని మిత్రపక్షాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. ఇప్పుడు ముస్లింలపై జరుగుతున్న దాడి భవిష్యత్‌లో ఇతర వర్గాలపై కూడా జరగొచ్చని అన్నారాయన. వక్ఫ్ ట్రిబ్యునళ్ల నుండి ముస్లిం చట్టంలో నిపుణుడిని తొలగించడం వల్ల వక్ఫ్ సంబంధిత వివాదాల పరిష్కారంపై ప్రభావం పడవచ్చనే ఆందోళన కూడా ఉంది. అలాగే, ఈ బిల్లు కనీసం ఐదు సంవత్సరాలు ఇస్లాంను ఆచరించే వ్యక్తులకు మాత్రమే వక్ఫ్ ఇచ్చేవిధంగా పరిమితం చేస్తుంది. అలాంటి నిబంధన ఎందుకనేది మాత్రం అస్పష్టంగా ఉంది. ఈ విధానం వల్ల ఐదు సంవత్సరాల కంటే తక్కువ కాలం ఇస్లాంను ఆచరించే వ్యక్తులకు.. ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉన్న వారికి మధ్య వ్యత్యాసాన్ని సృష్టిస్తుందని కొందరు అంటున్నారు.ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 చెప్పే సమానత్వ హక్కును ఉల్లంఘించే అవకాశం వక్ఫ్ బోర్డ్ వద్ద మొత్తం 8.7 లక్షల స్థిర, చరాస్తులు ఉన్నాయి. వీటిలో 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. దీని మొత్తం విలువ రూ.1.2 లక్షల కోట్లు. అంత భారీ ఆస్తులున్న వక్ఫ్ బోర్డ్ విషయంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. వక్ఫ్ చట్టానికి సవరణ తీసుకొస్తోంది. ఈ సవరణ విషయంలో ఇప్పుడు వివాదం నెలకొంది. సవరణ బిల్లు పార్లమెంట్ లో పాసయితే వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు వస్తాయి.ప్రస్తుతం అమలులో ఉన్న వక్ఫ్ చట్టాన్ని 1995లో రూపొందించారు. ఆ తర్వాత ఇప్పుడు సవరణ చేపట్టారు. వక్ఫ్ సవరణ బిల్లు -2024 పార్లమెంట్ ముందుకొచ్చింది. సవరణ బిల్లు పాసయితే ముస్లిం సమాజానికి నష్టం జరుగుతుందని ఆయా సంఘాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ప్రతిపక్షాలు కూడా ఈ బిల్లుని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.ఇస్లాం సంప్రదాయం ప్రకారం ముస్లిం సమాజ ప్రయోజనం కోసం చేసే దానాన్ని, ఇచ్చే విరాళాన్ని వక్ఫ్ గా పరిగణిస్తారు. వక్ఫ్ ఆస్తులు భగవంతుడికి చెందుతాయని వారు నమ్ముతారు. ఢిల్లీ సుల్తానులనుంచి వక్ఫ్ సంప్రదాయం మొదలైంది. ఆ తర్వాత దాన్ని కొనసాగిస్తున్నారు. వక్ఫ్ భూముల్ని.. మసీదులు, మదర్సాలు, షాదీమంజిల్ లు, అనాథ ఆశ్రమాలు, శ్మశాన వాటికలకోసం వినియోగిస్తున్నారు. అయితే వక్ఫ్ ఆస్తులు చాలా వరకు అన్యాక్రాంతం అయ్యాయనేది ప్రధాన ఆరోపణ. వక్ఫ్ బోర్డ్ సమర్థంగా వాటిని నిర్వహించలేకపోవడం వల్లే అవి అన్యాక్రాంతం అయ్యాయని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై 2006లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సచార్ కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక ప్రకారం సుమారు 58,889 వక్ఫ్ స్థలాలు ప్రస్తుతం అన్యాక్రాంతంలో ఉన్నాయి. 13వేల ఆస్తులపై కోర్టు కేసులున్నాయి. ఇక 4.35 లక్షల ఆస్తుల గురించి తగిన సమాచారమే లేదు. సో.. ఇంత నష్టం జరుగుతున్నా చూస్తూ ఊరుకోవాలా అనేది ఎన్డీఏ ప్రభుత్వం వేస్తున్న ప్రశ్న. వక్ఫ్ ఆస్తుల్ని పరిరక్షించేందుకు కొత్త చట్టం పనికొస్తుందని అంటున్నారు నేతలు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా 30 వక్ఫ్ బోర్డ్ లు ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లోని బోర్డులు వక్ఫ్ ఆస్తులని నిర్వహిస్తుంటాయి. అయితే కొత్త చట్టం అమలులోకి వస్తే బోర్డు సభ్యుల నియామకంలో ప్రభుత్వ పాత్ర గణనీయంగా పెరుగుతుంది. ఇప్పటి వరకు సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యులందరూ ముస్లింలు ఉండేవారు. ఇకపై ఇద్దరు ముస్లిమేతరులకు సభ్యత్వం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యుల్లో ఇద్దరు ముస్లిం మహిళలు కూడా ఉండాలని ప్రభుత్వం బిల్లులో ప్రతిపాదించింది. ఈ సవరణలను ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.వక్ఫ్ వివాదాలపై ఇప్పటి వరకు వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పు అంతిమం. కానీ ఇకపై ఆ ట్రిబ్యునల్‌లో జిల్లా జడ్జితో పాటు రాష్ట్ర ప్రభుత్వం నియమించే అధికారి కూడా ఉండాలని బిల్లులో ప్రతిపాదించారు. వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పులను హైకోర్టులో సవాలు చేసే అవకాశం కూడా ఇచ్చారు. కొత్త చట్టంగా అమలులోకి వచ్చాక 6 నెలల లోపు దేశంలోని ప్రతి వక్ఫ్ ఆస్తినీ సెంట్రల్ పోర్టల్ లో విధిగా నమోదు చేయించాలి. ఇక వక్ఫ్ ఆస్తుల విషయంలో జిల్లా కలెక్టర్లకు కూడా అధికారాన్నిస్తోంది కొత్త బిల్లు.వక్ఫ్ బోర్డ్ ఆధీనంలో ఉన్న భూములను సరిగా వినియోగించుకుంటే వాటిపై ప్రతి ఏటా 1.2 లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందనేది సచార్ కమిటీ నివేదిక చెబుతోంది. కానీ ప్రస్తుతం కేవలం ఏడాదికి 200 కోట్ల రూపాయలు మాత్రమే ఆదాయం వస్తోందట. తాజా సవరణ వల్ల ముస్లిం సమాజానికి భారీ నష్టం తప్పదని విశ్లేషకులు అంటున్నారు. అందుకే, ప్రతిపక్షలు తమ వాదనను బలంగా వినిపిస్తున్నాయి. జాతీయస్థాయిలో అన్ని పార్టీలకు షాక్ ఇచ్చింది తెలుగుదేశం. వక్ఫ్ బిల్లు సవరణ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేసింది టిడిపి. మరోవైపు జెడియు సైతం తెలుగుదేశం పార్టీకి జత కలిసింది. కాంగ్రెస్ తో పాటు ఇండియా కూటమి ఆ రెండు పార్టీలపై పెంచిన ఒత్తిడి పనిచేయలేదు. పైగా తాము చేసిన పనికి సమర్థించుకున్నాయి ఆ రెండు పార్టీలు. ఈ బిల్లు సవరణ అనేది ముస్లింలకు ప్రయోజనమే తప్ప.. నష్టం కాదని కూడా వాదించాయి. దీంతో ముస్లిం ల్లో ఈ రెండు పార్టీలను దోషిగా నిలబెట్టాలన్న ప్రయత్నం విఫలమైనట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పైగా తాము ముస్లింలకు ప్రయోజనం చేకూర్చామే తప్ప.. నష్టపరచలేదని వారు రెండు పార్టీల ఎంపీలు లోక్సభ వేదికగా ప్రకటించారు. ఒక విధంగా చెప్పాలంటే ఈ అంశం ద్వారా ఎన్డీఏ కూటమిలో చీలికలు తేవాలన్న ప్రయత్నాలకు బాగానే చెక్ చెప్పాయి తెలుగుదేశం, జెడియు.

## న్యాయం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు...

ప్రతి ఆందోళనను పరిష్కరించారని, ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చారని పవన్ కల్యాణ్ అన్నారు. బాధ్యతాయుతమైన, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం ఇలా పనిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ముఖ్యమైన బిల్లును ప్రవేశపెట్టడంలో.. మార్గనిర్దేశం చేయడంలో నాయకత్వం వహించినందుకు పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ మంత్రి కిరణ్ రిజిజు, హోం మంత్రి అమిత్ షా.. రాజ్యసభలో ఎన్డీయే నాయకుడు జేపీ నడ్డాలకు తాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సంస్కరణకు మద్దతు ఇచ్చిన ప్రతి ఎంపీకి, అలాగే వారి మద్దతుకు ముస్లిం సమాజానికి కూడా తాను కృతజ్ఞతలు తెలియజేసినట్లు చెప్పారు. తాను 2008-2009 చట్టం చెప్పినట్లుగా, దేవుని ఆస్తి దోచుకోవడం కేవలం దేశ ద్రోహం కంటే ఎక్కువని.. ఇది దేవుడికి ద్రోహమని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కొత్త చట్టం కేవలం చట్టం కంటే ఎక్కువని.. ఇది ఒక నైతిక వైఖరి అని అన్నారు. ఇది పవిత్ర ఆస్తులను రక్షించడం, వక్ఫ్ బోర్డును బలోపేతం చేయడం, న్యాయమని, న్యాయానికి ఎన్డీయే ప్రభుత్వం నిబద్ధతను ప్రదర్శించడం గొప్ప విషయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాగా వక్ఫ్ సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సుదీర్ఘ చర్చ అనంతరం గురువారం అర్ధరాత్రి దాటాక సభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. ఈ బిల్లును బుధవారం అర్ధరాత్రి దాటాక లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే. లోక్‌సభలో 288%-%232 ఓట్లతో బిల్లుకు ఆమోదం లభించింది. వక్ఫ్ సవరణ బిల్లు(యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవలప్‌మెంట్ (యూఎంఈఈడీ%-%ఉమీద్)'కు లోక్‌సభ ఆమోదం తెలపడంతో కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లులో ముస్లిమేతరుల ప్రమేయం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. ముస్లింల హక్కులను హరిస్తామన్న ప్రతిపక్షాల ఆరోపణలనూ ఖండించారు. ముస్లింల్లోని అన్ని తెగల వారి హక్కులను పరిరక్షించేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ బిల్లుతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. "బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేముందు మేం రాష్ట్ర ప్రభుత్వాలు, మైనారిటీ కమిషన్లు, వక్ఫ్ బోర్డులతో సంప్రదింపులు జరిపాం. బిల్లు పరిశీలనకు జేపీసీని ఏర్పాటు చేశాం. సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది" అని రిజిజు చెప్పారు. ప్రస్తుతం దేశంలో 8.72 లక్షల వక్ఫ్ ఆస్తు లు ఉన్నాయన్నారు. 2006లో 4.9 లక్షల వక్ఫ్ ఆస్తు ల ద్వారా రూ.12 వేల కోట్ల ఆదాయం వస్తుందని సచార్ కమిటీ అంచనా వేసిందని, అంటే ప్రస్తుతం ఆయా ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తుందో ఊహించుకోవచ్చని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణలో లోపాలను, దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకే ఈ సవరణ బిల్లును తెచ్చినట్లు చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని, వక్ఫ్ ఆస్తులన్నీ ముస్లింలకు మాత్రమే చెందుతాయని స్పష్టంచేశారు. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా 284 సంస్థలు తమ అభిప్రాయాలను తెలిపాయని, కోటి మందికి పైగా ప్రజలు వినతిపత్రాలు అందించారని వెల్లడించారు. అందరితో సంప్రదింపులు జరిపిన తర్వాతే మైనారిటీ వ్యవహారాల శాఖ ఈ సవరణ బిల్లును రూపొందించిందని రిజిజు స్పష్టం చేశారు. సభ్యులందరూ బిల్లుకు మద్దతు తెలుపుతారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు సయ్యద్ నజీర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టి, మతపరమైన ఏకీకరణ కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అబద్ధాల ఆధారం గా సవరణ బిల్లును రూపొందించారని, ఆరు నెలలుగా బీజేపీ వక్ఫ్ బిల్లుపై దుష్ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు.

## మంగళగిరిలో ఏ సమస్య లేకుండా...

చెరువుకు చెందిన 199మందికి శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేయనున్నారు. మొత్తంగా 546 మంది లబ్ధిదారులకు శాశ్వత ఇంటి పట్టాలను నారా లోకేష్ ఉచితంగా అందజేయనున్నారు. సొంత ఖర్చులతో బట్టలు పెట్టి మరీ లబ్ధిదారులకు ఇంటి పట్టాలను లోకేష్ అందజేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మీడియాతో మాట్లాడారు. మంగళగిరిలో దశాబ్దాల సమస్యకు పదినెలల్లో పరిష్కారం చూపామని అన్నారు. తొలి విడతలో ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న మూడు వేలమందికి శాశ్వత పట్టాలు అందజేస్తామని అన్నారు. మంగళగిరి ప్రజల కోసం 26 సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సూపర్ 6 హామీలు ఓ పద్ధతి ప్రకారం అమలు చేస్తూనే... మంగళగిరిలో ఏ సమస్య లేకుండా చూసుకుంటానని మాటిచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ 13వ తేదీన మంగళగిరిలో వందపడకల ఆస్పత్రికి భూమి పూజ చేసి వచ్చే ఏడాది ఏప్రిల్ 13వ తేదీకి ప్రారంభిస్తామని అన్నారు. కుప్పంతో పాటు మంగళగిరిని కూడా తెలుగుదేశం కంచుకోటగా మారుస్తామని సీఎం చంద్రబాబుకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. మంగళగిరి పేదలకు ఇంటి పట్టాల పంపిణీ రెండున్నర దశాబ్దాల కల అని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన పదినెలల్లో ఇంటిపట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టామని అన్నారు. తమకు ఎవరి ద్వారా లబ్ధి చేకూరిందో ప్రజలు గుండెల మీద చేయి వేసి ఆలోచించుకోవాలని చెప్పారు. ఓడిన చోటే గెలిచి చూపాలని మంగళగిరిపై ప్రత్యేక దృష్టి సారించానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## నాడు మాట ఇచ్చాడు..

జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.


**పండుగలా.. పట్టాభిషేకం :**


పండగ వాతావరణంలా ఇంటి లబ్ధిదారులకు ఇంటి పట్టాల పట్టాభిషేకం శుక్రవారం జరిగింది. ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేవు. గత దశాబ్ద కాలంగా ఆయా ప్రభుత్వ భూముల్లో ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటిని నివేశా పట్టాలు అందజేసిన మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ ను ప్రజలు కొనియాడుతున్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల లో భాగంగా 10 నెలలలోనే శాశ్వత ఇంటి నివేసా పట్టాలను అందజేసిన మంత్రి నారా లోకేష్ కు లబ్ధిదారులు రుణపడి ఉంటామంటూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఇళ్ల పట్టాలతో పాటు నూతన వస్త్రాలను లబ్ధిదారులకు స్వయంగా మంత్రి నారా లోకేష్ అందజేశారు. శాశ్వత నివేశ పట్టాలను అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి నారా లోకేష్ ఇళ్ల పట్టాలను స్వయంగా అందజేయడంతో అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మంగళగిరి ని.. నారా లోకేష్ శాశ్వతంగా ఏలాలి..! :**

మంగళగిరి నియోజకవర్గాన్ని మంత్రి నారా లోకేష్ శాశ్వతంగా ఏలాలని ఆయన చేతుల మీదుగా శాశ్వత ఇల్ల పట్టాలందుకున్న లబ్ధిదారులు ఆకాంక్షించారు. కొండ చెరువు, కాలువ పోరంబోకు రైల్వే ఎండోమెంట్ భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు మంత్రి నారా లోకేష్ మన ఇల్లు మన లోకేష్, పేదలకు పట్టాభిషేకం పేరుతో శాశ్వత ఇల్లపట్టాల పంపిణీ కి శ్రీకారం చుట్టారు. మొదటి విడతలో 3000 మందికి శాశ్వత ఇల్ల పట్టాలను అందజేస్తున్నారు. గురువారం ఉండవల్లిలో గోవింద్ సీతా మహాలక్ష్మి ఇంటికి స్వయంగా వెళ్లి మంత్రి లోకేష్ బట్టలు పెట్టి మొదటి శాశ్వత ఇంటి పట్టా అందజేశారు. శుక్రవారం నాడు ఎర్రబాలెం గ్రామానికి చెందిన 248 లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలను. అందజేశారు ఎర్రబాలెం గ్రామంలో ఎస్టి సామాజిక వర్గానికి చెందిన కుంభ తిరుమల ,గోపి దంపతులు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శాశ్వత ఇంటి పట్టా అందుకున్నారు. తిరుమల అనే మహిళ స్పందిస్తూ నా భర్త పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడు. గత 10 ఏళ్లుగా ఇద్దరు పిల్లలతో కలిసి ఎర్రబాలెం ట్యాంకు వద్ద పూరి పాకలో నివాసం ఉంటున్నాము. వైసీపీ ప్రభుత్వం ఇళ్లను తొలగిస్తుంటే లోకేష్ ను కలిసి మా ఆవేదన వ్యక్తం చేసాము. మమ్మల్ని ఓదార్చి తమ ప్రభుత్వం లో శాశ్వత పట్టాలు అందజేస్తామని ఆనాడు లోకేష్ హామీ ఇచ్చారని అన్నారు. అన్నట్లుగానే ఇంటి పట్టా అందించారని వారు సంతోషంగా తెలిపారు. తమకు శాశ్వత ఇంటి పట్టా అందజేసిన ఎర్రబాలెం గ్రామానికి చెందిన 70 ఏళ్ల కాజా భారతి అనే వృద్ధురాలు లోకేష్ మంగళగిరి నియోజకవర్గాన్ని శాశ్వతంగా ఏలాలని ఆకాంక్షించారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన తాము కుమార్తెలతో కలిసి ఎర్రబాలెం ఆంజనేయ స్వామి గుడి వద్ద పూరిపాక వేసుకొని 15 ఏళ్లుగా జీవిస్తున్నా మన్నారు. నా కుమార్తెకు ఇద్దరు సంతానం. భర్త లేడు. ప్రభుత్వం నాకు పెన్షన్ అందిస్తోంది. వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మన్నారు. మంత్రి నారా లోకేష్ ఇప్పుడు శాశ్వత పట్టా మంజూరు చేయటంతో నూతన ఇల్లు నిర్మించుకుంటామని సంతోషం వ్యక్తం చేసి పట్టా అందించి అండగా నిలిచిన మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతోమంది పాలకులు వచ్చిన శాశ్వత పరిష్కారం చూపలేదని మంత్రి నారా లోకేష్ అధికారం చేపట్టిన 10 నెలల్లోనే మంగళగిరి నియోజకవర్గంలోని లబ్ధిదారులు అందరికీ ఇంటి శాశ్వత పట్టాలను అందజేయడంతో వారు ఆనందంతో ఉప్పొంగి పోతున్నారు. ఇళ్ల పట్టాలని అందుకున్న లబ్ధిదారులు టిడిపి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి,మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ కు, జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులు అంటున్నారు.

## పవన్ ను వెంటాడుతున్న ప్రకాష్ రాజ్...





హైదరాబాద్,: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ప్రకాష్ రాజ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆది నుంచి పవన్ కళ్యాణ్ విషయంలో విభేదిస్తూ వచ్చారు ప్రకాష్ రాజ్. నిత్యం సోషల్ మీడియా వేదిక ద్వారా పవన్ కళ్యాణ్ వైఖరిని ప్రశ్నిస్తూనే ఉన్నారు ప్రకాష్ రాజ్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రకాష్ రాజ్ జాతీయ అవార్డులు, రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సమయంలో ప్రజా సమస్యల గురించి మాట్లాడిన పవన్.. అధికారంలోకి వచ్చాక వాటి గురించి పెద్దగా పట్టించుకోవడంలేదని తప్పుపట్టారు. అధికారంలో ఉండి కూడా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా టైంపాస్ పనులేంటి అంటూ నిలదీసే ప్రయత్నం చేశారు. మాటలు మార్చడానికి ఇదే సినిమా కాదని కూడా సెటైరికల్ కామెంట్స్ చేశారు ప్రకాష్ రాజ్. ఇప్పుడు అవి సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.తిరుమలలో లడ్డు వివాదం నాటి నుంచి పవన్ కళ్యాణ్ వెంటాడుతున్నారు ప్రకాష్ రాజ్. నాడు లడ్డూ వివాదంపై ప్రకాష్ రాజ్ స్ట్రాంగ్ గా రియాక్ట్ అయిన సంగతి తెలిసిందే. అయితే అది చాలా సున్నితమైన అంశమని.. భక్తుల మనోభావాలకు సంబంధించినదని అప్పట్లో చెప్పారు ప్రకాష్ రాజ్. ఇలాంటి వాటి గురించి మాట్లాడేటప్పుడు సరైన ఆధారాలతో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. నిజంగా లడ్డూ తయారీలో కల్తీ జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రకాశ్రాజ్ అప్పట్లో కోరారు. గతంలోనూ పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి ప్రకాష్ రాజ్ చాలాసార్లు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టారు. ఇటీవల త్రి భాషా విధానంపై పవన్ మాట్లాడినప్పుడు సైతం ప్రకాష్ రాజ్ స్పందించారు. జనసేన ఆవిర్భావ సమయంలో పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3 భాషా విధానంపై పవన్ హాట్ కామెంట్స్ చేశారు. ప్రస్తుతం కొందరు హిందీ భాషపై గగ్గోలు పెడుతున్నారు అంటూ పరోక్షంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పై విమర్శలు చేశారు పవన్. హిందీ భాషా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. దానిపై ప్రకాష్ రాజ్ స్పందించారు. మీ హిందీ భాషను మా మీద రుద్దకండి అని చెప్పడం.. ఇంకో భాషను ద్వేషించడం కాదని.. స్వాభిమానంతో తమ మాతృభాషను, తమ తల్లిని కాపాడుకోవడమేనని పవన్ కళ్యాణ్ కు ఎవరైనా చెప్పండి ప్లీజ్ అంటూ.. జస్ట్ ఆస్కింగ్ అంటూ ముగించారు ప్రకాష్ రాజ్.అప్పట్లో తిరుమల లడ్డు వివాదాన్ని జాతీయ సమస్యగా మార్చవద్దని కూడా విజ్ఞప్తి చేశారు. ప్రకాష్ రాజ్. ముందుగా దోషులను కనుగొని వారిని శిక్షించాలని సూచించారు. మీరు డిప్యూటీ సీఎం గా ఉన్న రాష్ట్రంలో ఇది జరిగింది. దయచేసి దర్యాప్తు చేయండి. దోషులను కనుగొని కఠిన చర్యలు తీసుకోండి అని ట్వీట్ చేశారు. ఇప్పుడు అదే మాదిరిగా మరోసారి విరుచుకుపడ్డారు ప్రకాష్ రాజ్. నిత్యం పవన్ కళ్యాణ్ నీడలా వెంటాడుతున్నారు. రాజకీయాన్ని వేడి పుట్టిస్తున్నారు.

## చంద్రబాబు చేతిలో...

జరిగిందని చెప్పారు. కేసును సీబీఐకి అప్పగించాలని, విచారణను పక్క రాష్ట్రానికి మార్చాలని చెప్పారని... ఇప్పుడు అధికారంలో టీడీపీనే ఉన్నా తమపై పడి ఏడుస్తున్నారని అన్నారు. వివేకా హత్య కేసులో నిర్దోషులను బలి చేయాలన్న ఆరాటం షర్మిలకు ఎందుకని రోజా ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు రూపొందించుకున్న కుట్రలో షర్మిల ఒక అస్త్రంగా మారారని విమర్శించారు. ఇందులో భాగంగానే నిర్దోషులపై బురద చల్లుతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. సొంత అన్న జగన్ ను ఇబ్బంది పెట్టడమే మీ అసలైన లక్ష్యమని అన్నారు.

## తనకు ఒక్క ఆస్తి కూడా...

వారిని అడ్డం పెట్టుకుని తమపై నిందలు వేశారని విమర్శించారు. జగన్ కు ఆత్మీయులకన్నా ఆస్తులే ముఖ్యమనుకుంటున్నానని చెప్పారు. జగన్ కు విశ్వసనీయత ఉందో? లేదో? వైసీపీ వాళ్లు ఆలోచించాలని సూచించారు. జగన్ ద్వంద్వ వైఖరి మరోసారి బయటపడిందని షర్మిల అన్నారు. వక్ఫ్ బిల్లులో డబుల్ స్టాండర్డ్స్ చూపించారని విమర్శించారు. ఎన్డీయేకు బలం ఉన్న లోక్ సభలో బిల్లును వ్యతిరేకించి... కీలకమైన రాజ్యసభలో మాత్రం అనుకూలంగా ఓటు వేసిందని మండిపడ్డారు. జగన్ సూచనలతో రాజ్యసభలో వైసీపీ ఎంపీలు బిల్లుకు మద్దతు తెలిపారని చెప్పారు. జగన్ తీరును జాతీయ మీడియా ఎండగడుతోందని అన్నారు.

## సచివాలయంలో...

జరిగిన ఆస్తి నష్టంపై అధికారుల వద్ద సీఎం ఆరా తీసినట్లు తెలుస్తోంది. కాగా, సచివాలయంలోని రెండో బ్లాక్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి వంగలపూడి అనిత, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టూరిజం మంత్రి కందుల దుర్గేశ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేషీలు ఉన్న విషయం తెలిసిందే.

## సాగునీటి సమస్యకు....

ఇరిగేషన్ అధికారులతో హరీశ్‌రావు శుక్రవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. సిద్దిపేట నియోజకవర్గంలో పలు గ్రామాల్లోని సాగు నీటి సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈసారి 50 వేల ఎకరాలకు సాగునీరు అందించామని పేర్కొన్నారు. ఆయకట్టు పెరిగిన దృష్ట్యా Rd - 7,Rd-8,Rd- 9 కాలువలను త్వరితగతిన పూర్తి చేయాలని, రంగనాయకసాగర్ – మల్లన్న సాగర్‌ను అనుసంధానం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పెండింగ్ పనులు, పెండింగ్ కాల్వలను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఇర్కోడ్ లిఫ్ట్ పనులను వేగవంతం చేయాలన్నారు. చందలాపూర్ లిఫ్ట్ పనులు, కస్తూరిపల్లి, గోపులాపూర్ చెక్‌డ్యామ్ పనులు ప్రారంభం చేయాలన్నారు. పెండింగ్ పనులను పూర్తిచేసిన ఘన్‌పూర్ పంప్‌హౌజ్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు.

## ఏపీలో నామినేటెడ్...

6 జనసేన, 1 బీజేపీ నేతలకు కేటాయించింది ప్రభుత్వం. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అందుకోసం కసరత్తు జరుగుతోందని పేర్కొంది. 2024 మే, జూన్ మాసాల్లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ఓటరు కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ కలిసి పోటీ చేశాయి. ఈ నేపథ్యంలో సీట్ల సర్దుబాటులో భాగంగా పలువురు సీనియర్లు ఎన్నిక వేళ.. సీట్లు వదులు కోవాల్సి వచ్చింది. అధికారంలోకి వచ్చిన అనంతరం నామినేటెడ్ పోస్టులు కట్టబెడతామంటూ వారికి హామీ సైతం ఇచ్చారు. ఇక సదరు ఎన్నికల్లో కూటమిలోని పార్టీలు మొత్తం 175కి 164 స్థానాలకు గెలుచుకున్నాయి. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి చంద్రబాబు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా పలువురు సీనియర్ నేతలకు ఇప్పటికే విడతల వారిగా కీలక పోస్టులు కేటాయించింది. ఈ కేటాయింపుల్లో సైతం మిత్ర ధర్మం పాటిస్తూ చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఆ క్రమంలో ఏఎంసీ చైర్మన్ల పేర్లను ప్రకటించారు. మిగతా వారి పేర్లను సైతం మరికొద్ది రోజుల్లో ప్రకటించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

## ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కార్యక్రమం : భట్టి



అమరావతి : ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కల్పించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలోని 112 మంది భూ నిర్వాసితులకు జెన్‌కో ఉద్యోగాలను కల్పించింది. ఈ మేరకు నియామక పత్రాలను భట్టి విక్రమార్క స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించి యువత పోరాటం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆశలను నెరవేరుస్తూ ఇప్పటికే 53 వేల మందికి నియామక పత్రాలను అందజేసిందని తెలిపారు. ప్రాజెక్టులలో భూమిని కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇస్తామని గత ప్రభుత్వ నేతలు చెప్పారని, కానీ భూనిర్వాసితులు వృద్ధులైపోయినా ఉద్యోగాలు రాలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం వెంటనే ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారి కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ పథకం కోసం రూ. 9 వేల కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. ప్రపంచ ప్రసిద్ధి పొందిన కంపెనీలు హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు కుదర్చుకుంటున్నామని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ సూచన మేరకు నేదురమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని, నేడు ఐటీ రంగం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్ సిటీలో మరిన్ని కంపెనీలు ఏర్పాటయ్యేలా కృషి చేస్తామని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను విస్తరిస్తే మరిన్ని పెట్టుబడులు వస్తాయని, దాని ద్వారా ఉపాధి కూడా పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న...
# రామాపురం గ్రామస్తులు

ఉచిత మంచి నీటి సరఫరా ప్రారంభించిన టిడిపి నాయకులు



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 04: కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ కొత్తూరు,రామాపురం గ్రామంలో ప్రజలు తాగునీటి సమస్య తో ఇబ్బంది. పడుతు న్న పరిస్థితి లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గ పెద్దల సహకారం తో ఉచిత మంచి నీటి సరఫరా ప్రారం భించిన స్థానిక పార్టీ అధ్యక్షులు మునిరత్నం,బూత్ ఇంచార్జి బీరప్ప, బి ఎల్ ఏ రామప్ప తదితరులు, హర్షం వ్యక్తం చేసిన ప్రజలు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి గ్రామప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

## గ్రేస్ మేరియా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో...
# ఉచిత వైద్య శిబిరం





శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 04: కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండల పరిధిలోని తుమ్మిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రేస్ మేరీయా చారిటబుల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది పిల్లలకు ఉచిత వైద్యం అందించారు. ఈ వైద్య శిబిరంలో కంటి సమస్యలు, పీడియాట్రిక్, జనరల్ మెడిసిన్ తో పాటు పిల్లలకు మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రెటరీ జేసు మేరి ,పాఠశాల సిబ్బంది, ధనమ్మ,ఆదిలక్ష్మి,సునీత, ఉపాధ్యాయులు, మరియు పిఈఎస్ సిబ్బంది, ట్రస్ట్ నిర్వాహకులు అబ్దుల్లా పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ది స్ట్రెంత్ క్లబ్ జిమ్‌ను...
# ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్04: శ్రీకాళహస్తి జయరాం రావు వీధిలో నూతనంగా ది స్ట్రెంత్ క్లబ్ జిమ్ ప్రారంభోత్సవం చేసిన శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు,పివిఆర్ జనార్ధన్ రావు పవర్ అనంతరం స్ట్రెంత్ క్లబ్ జిమ్ అధినేతలను శేష వస్త్రం సత్కరించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు సాధనమున్న రాయల్,మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫరీద్, పగడాల రాజు, వెంకటేశ్వర్లు, పెరుమాళ్, ఫాజల్, అస్లాం, ఫయాజ్, ముని కుమార్, జై కృష్ణారెడ్డి, పాండు, సతీష్, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఆటల్లో గొడవ చేస్తే...
# చర్యలు తీసుకుంటాం : ఎస్సై



ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 04: క్రికెట్ ఆటల్లో గొడవ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఆర్ పురం ఎస్ఐ సుమన్ తెలిపారు శుక్రవారం ఎస్ఆర్ పురం మండలం పెద్ద తయ్యూరు గ్రామం వద్ద క్రికెట్ టోర్నమెంట్ ను ఎస్సై సుమన్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ వ్యక్తిగత కార్యదర్శి చంద్రశేఖర్, డ్రై ఫ్రూట్స్ డీలర్ రాందేవ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్సై సుమన్ మాట్లాడుతూ క్రికెట్ ఆట పోటీల్లో గెలుపు ఓటమి సహజం ఎవరైనా అత్యుత్సాహం చేసి క్రికెట్ టోర్నమెంట్ వద్ద గొడవలు చేస్తే క్రికెట్ ఆర్గనైజర్ మీద అల్లరి చేసిన వాళ్ల మీద చర్యలు తీసుకుంటాం అందరూ క్రమశిక్షణగా కలసీమేలసి క్రికెట్ ఆడుకోవాలని తెలియజేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో క్రికెట్ ఆర్గనైజర్ లో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిన...
# ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 04: శ్రీకాళహస్తి వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2024-25 ద్వారా వ్యవసాయ పనిముట్లను వ్యవసాయ పనిముట్లు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అందించడానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అధికారులు రైతులు స్వాగతం పలికారు. వ్యవసాయ పనిముట్లను శుక్రవారం శ్రీ కాళహస్తి నియోజకవర్గ రైతులకు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిత్యం రైతులు కోసం రైతుల అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి అన్నారు. ప్రతి రైతుకు వ్యవసాయ ఖర్చు తగ్గే విదంగా వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ రమేష్ రెడ్డి, ఏవోలు సుధాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎంపీడీవో పటాన్ రఫీ ఖాన్, టిడిపి మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, గాలి మురళి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి, చెంచయ్య నాయుడు, బత్తిరెడ్డి, కన్నలి ప్రతాపరెడ్డి, మునిరాజా నాయుడు, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో క్యాంటీన్ ప్రారంభించిన ...
# రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి బాబు రెడ్డి

పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 04: అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రోగులకు అందుబాటుగా క్యాంటీన్ ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్య దర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సహకారంతో నిర్వాహకులు జిలాని,షమ ఆధ్వర్యంలో క్యాంటీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్ల మెంటు నియోజకవర్గ అధి కార ప్రతినిధి బాబు రెడ్డి,ప్రభుత్వఆసుపత్రి సూపర్డెంట్ డా : చంద్రశేఖర్,లు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగులకు, వేడినీరు, ప్రజలకు నాణ్యమైన భోజనము టిఫిన్ అందించాలని, క్యాంటీన్ ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్యదర్శి, పీలేరు ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి,ఎంప్లాయిస్ యూనియన్ పీలేరు డిపో గౌడ్ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, టిడిపి సీనియర్ నాయకులు జాఫర్ ప్రముఖ నేత పోలిశెట్టి సురేంద్ర, తెలుగు పీలేరు మండల తెలుగుయువత అధ్యక్షులు నల్లారి రియాజ్,బుజ్జు,నౌలాక్,ఇస్మాయిల్, అత్తార్ చాంద్ బాషా,చెన్నారెడ్డి కాలనీ హరి,కాలనీ ఎర్ర సీను,షౌఖత్,చంద్రలేఖ,బాలాజీ,టిడిపి శ్రేణులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు

## పెన్షనర్స్ డే సందర్భంగా ఘనంగా సన్మానాలు






శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 04: శ్రీకాళహస్తి పట్టణంలోని చెంచులక్ష్మి కాలనీ వద్ద ఉన్న పెన్షనర్స్ భవనంలో శుక్రవారం పెన్షనర్స్ డే ను రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి చాగనం ట్రష్టి , చైర్మన్ చాగనం గౌరీ శంకర్రావు పాల్గొని ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు మించిన మహాభాగ్యం లేదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలను సేవలను అభినందించారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చేస్తున్న సేవలను 50 వేల రూపాయలు విరాళం పెన్షనర్స్ అధ్యక్షులు వెంకయ్య అందించారు. మా సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తర్వాత రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పెన్షనర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సభాముఖంగా డిమాండ్ చేశారు. 12వ పిఆర్సి ఏర్పాటు చేయాలన్నారు. ఐ ఆర్ వెంటనే ప్రకటించాలన్నారు. పెండింగ్లో ఉన్న డి.ఏ లను అరియర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. రహిత నగదు రహిత వైద్య చికిత్సలను అన్ని కార్పోరేట్ హాస్పిటల్స్ లో అవకాశం కల్పించాలన్నారు. తగ్గించిన అదనపు పెన్షన్లను యధావిధిగా 10 15% ఇవ్వాలన్నారు. పెన్షనర్స్ డే సందర్భంగా కార్యక్రమానికి శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వామి అమ్మ వార్ల చిత్రపటాలను బహుకరించారు. 25 మందికి సన్మానించి జ్ఞాపకలను బహుకరించారు. జిల్లా రాష్ట్ర నాయకులకు కూడా సాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘ సహాయ అధ్యక్షులు పురుషోత్తం గౌడ్, ప్రధాన కార్యదర్శి పివి ప్రసాద్, కోశాధికారి వెంకటరమణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, రాష్ట్ర సహాయ అధ్యక్షులు గురు రాజారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరామనాయుడు, మహబూబ్ బాషా, కోశాధికారి సిద్దయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, జేఏసీ చైర్మన్ చెంచురత్నం, ముఖ్య అతిథులు జిల్లా కార్యవర్గ సభ్యులు కార్యదర్శి వెంకటేశ్వర్లు, చెంగల్ రాయులు, చంద్రశేఖర్లు, రిటైర్డ్ ఉద్యోగులు అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి తొట్టంబేడు ఏర్పేడు, బుచ్చినాయుడు కండ్రిగ, కె.వి. బి. పురం, తిరుపతి పెన్షనర్లు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కిండర్ కేర్ స్కూలును...
# సందర్శించిన బార్ అసోసియేషన్



పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 04: మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్,సీనియర్ సివిల్ జడ్జి ఆదినారా యణ ఆదేశాల మేరకు... పలమనేర్ పట్టణంలో గల, కిండర్ కేర్ చిల్డ్రన్ స్కూలును పలమనేరు బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ మరియు కార్యవర్గ సభ్యులు సందర్శించారు.బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ భాస్కర్ మాట్లాడు తూ.....పిల్లలకు అందిస్తున్న భోజన వసతులు, వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు వారికి ఉన్న వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు.ఏదైనా న్యాయ పరంగా సహాయం కావాలంటే ఉచితంగా అందిస్తామని తెలిపారు.ఈ న్యాయ విజ్ఞాన సదస్సు నందు, సీనియర్ న్యాయవాది సయ్యద్ మొహిదీన్, స్కూల్ సిబ్బంది మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దతయ్యూరు...
# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం
: పీ ఏ చంద్రశేఖర్ రాందేవ్



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్04: మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవ సరం అని పిఏ చంద్రశేఖర్ అన్నారు. శుక్ర వారం ఎస్ఆర్ పురం మండలం పెద్ద తయ్యూరు గ్రామంపరిధిలో క్రికెట్ టోర్న మెంటును ప్రారంభించారు ఈ సందర్భంగా పీ ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రికెట్ ఆట ల్లో అందరూ కలిసిమెలిసి ఉత్సాహంగా ఉల్లాసంగా క్రికెట్ ఆడుకోవాలని గెలుపు ఓటములు సహజమని కక్షలు ఉండకూడ దని తెలియజేశారు క్రికెట్ క్రీడాకారులను పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టాస్ వేసి క్రికెట్ ఆటను ప్రారం భించారు. క్రికెట్ ఆర్గనైజర్స్ గల్లా రాజు చిరంజీవి నరేష్... పెద్ద తయ్యురు యూత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో...
# పాల్గొన్న శాసనసభ్యులు కన్నా

సత్తెనపల్లి ::
సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి రూరల్ మండలం దూళిపాళ్ళ గ్రామంలో శ్రీ సీతారాముల నూతన శిలాబింబ గణపతి ఆంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రేపటి నుంచి తపాలా జాతీయ మహాసభలు

## ప్రైవేటీకరణ ప్రయత్నాలు మానుకోవాలి - సభల్లో తపాలా ఉద్యోగుల సమస్యలపై చర్చ
## కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసగా సమ్మెపై నిర్ణయం - శ్రీకాళహస్తి తపాలా ఉద్యోగుల సంఘం నేతలు

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 04: శ్రీకాళహస్తి పట్టణంలో ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీవరకు అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్ట్ మెన్, ఎంటీఎస్ రాష్ట్ర శాఖ మహాసభలు శ్రీకాళహస్తిలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం స్థానిక రిసెప్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిండెంట్ కె.మురళీ, ప్రధాన కార్యదర్శి బి.శ్రీధర్ బాబు తెలిపారు. పట్టణంలోని మహేష్ కళ్యాణ్ సదన్ లో ఈ మహాసభలు జరుగనున్నట్లు చెప్పారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఇక్కడ నిర్వహిస్తున్న మహాసభలకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. అఖిల భాతర తపాలా సంఘానికి సంబంధించిన ప్రముఖ నాయకులు ఈ సభలకు విచ్చేస్తున్న నేపథ్యంలో పలు కీలక అంశాలపై చర్చించి భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించే అవకాశం ఉండడం ఆ ప్రాధాన్యతకు కారణంగా పేర్కొన్నారు. తపాలా శాఖను ప్రైవేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందులో భాగంగా మాజీ క్యాబినేట్ కార్యదర్శి టీఎస్ఆర్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలో టాస్క్ పోర్స్ కమిటీని కూడా వేసిందన్నారు. లాభదాయకమైన పోస్టల్ సేవింగ్స్ బ్యాంక్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, స్పీడ్ పోస్ట్, పార్సిల్ వంటి విభాగాలను కార్పొరేట్ చేయడానికి ప్రత్యేక విభాగాలను నియమించినట్లు తెలిపారు. దీనిని వ్యతిరేకిస్తూ ఎన్ఎఫ్ పీఈ, అనుబంధ సంఘాలు సమ్మె చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దీనిపై జార్ఖాండ్ హైకోర్టు స్టే ఇచ్చినా అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని చెప్పారు. ఇదివరకు ఎప్పుడూ లేనివిధంగా అధికారులు, ఉద్యుగులపై పనిభారం పెంచుతూ టార్గెట్లను విధిస్తూ వేదింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా పలు రకాలుగా ఉద్యోగులను వేదింపులకు గురిచేస్తూ రావాల్సిన రాయితీలను రాకుండా నిలిపివేస్తున్నారని చెప్పారు. తపాలా ప్రైవేటీకరణలో భాగంగా పీవోఎస్ బీ ఖాతాలను ఐపీపీబీకి మళ్లించడం ద్వారా చిన్న మొత్తాల పొదుపు విభాగం పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతిలో వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే మానుకుని తపాలా ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నెలకొన్న అన్నిరకాల సమస్యలపై




ఈ మహాసభల్లో సుధీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించనున్నట్లు చెప్పారు. అలాగే తపాలా ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సమ్మెకు వెళ్లడానికి ఈ సభల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తపాలా ఉద్యోగుల సంఘం రిసెప్షన్ కమిటీ చైర్మన్ ఖుర్షిద్ బేగం, వర్కింగ్ ప్రెసిడెంట్ మదన్ మోహన్ రెడ్డి, ఏఐపీఈయూ గ్రూప్ సీ తిరుపతి డివిజన్ అధ్యక్షులు వై.శేషాద్రి, కార్యదర్శి మధుబాబు, శ్రీకాళహస్తి బ్రాంచి కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఏఐజీడీఎస్ యూ డివిజన్ కార్యదర్శి కె.నాగయ్య, నాయకులు కిషోర్, రూపేష్, మునస్వామి నాయక్, కిరణ్ కుమార్, సత్యనారాయణ, బాలాజీ ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ........

# ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ కింద రూ.150 కోట్లతో పనులు చేపట్టనున్నాం

### ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి భూగర్భ నీటి మట్టం పెంపుకు చర్యలు

### ప్రజా ప్రతినిధుల సూచనల పరిగణలోకి తీసుకుని అభివృద్ధి పనులు మంజూరు చేస్తాం

### ఎస్ సి, ఎస్ టి హ్యాబిటేషన్స్ లో వంద శాతం సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నాం

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 04: జిల్లాలో ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.150 కోట్లతో మెటీరీయల్ కాంపొనెంట్ పనులను చేపట్టాను న్నామని, అభివృద్ధి పనుల మంజూరులో శాసన సభ్యులు, శాసన మండలి సభ్యుల సూచనలు, అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుంటా మని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాల యంలోని సమావేశ మందిరంలో 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ కింద చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రధానంగా ఫారం పాండ్ల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. 2024-25 ఖరీఫ్ సీజన్ ను అనుసరించి జిల్లాలో 50 శాతం ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందని, భూగర్భ జల వనరులు జిల్లాలో 50 శాతం మండలా లలో తగ్గడాన్ని గుర్తించామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఫారం పాండ్ ల నిర్మాణం చేపట్టి భూగర్భ నీటి మట్టాన్ని పెంచడానికి చర్యలుచేపట్టామని, ఇందులో భాగంగా 2025-26 సం.నికి జిల్లాలో 13,000 ఫారం పాండ్ల నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఒక్కో ఫారం పాండ్ నిర్మాణానికి రూ.40 వేల నుండి రూ.60 వేల వరకు ఖర్చు అవుతుందని, ఒక ఫారం పాండ్ ద్వారా ఒక లక్ష లీటర్ల నీటిని నిల్వ చేయడంతో పాటు భూగర్భ జల మట్టాన్ని పెంచవచ్చునన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 3,253 ఫారం పాండ్ల నిర్మా ణాలను ప్రారంభించి 1400 ఫారం పాండ్ల నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. సిసి రోడ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.79 కోట్లతో 1,605 పనులు చేపట్టి ఇప్పటి వర కు1,326 పనులు పూర్తి చేశామని, ఇందు కు సంబంధించి రూ.25 కోట్ల రూపాయల బిల్లులుచెల్లింపు చేయడం జరిగిందన్నారు. చిత్తూరు-వేలూరు,యాదమరి %-% చిత్తూరు రోడ్ పనులు, పలమనేరు నియోజకవర్గం లో బిటి రోడ్ల నిర్మాణం,25 స్కూల్ కాంపౌం డ్ పనులు పురోగతిలో ఉన్నవన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించి ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ కింద రూ.150 కోట్లతో బిటి రోడ్లు, సిసి రోడ్లు, కాలువలో పూడికతీత పనులను చేపట్ట నున్నామని, దీనితో పాటు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఒక ఆట స్థలం ఉండాలన్న ఉద్దేశ్యంతో అవసరాన్ని మేరకు రూ.8 లక్షలతో ఆట స్థలం ఏర్పాటుకు అనుమ తులు మంజూరు చేయడం జరుగుతుంద న్నారు. అభివృద్ధి పనులు మంజూరుకు ఎంఎల్ఏ లు, ఎంఎల్సీల సూచనలు, అభ్యర్థనను పరిగాణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. చేరువులకు నీరు చేరే ప్రధాన కాలువలలో పూడికతీత పనులు చేపట్టి వర్షాకాలంలో నీటిని నిలువ చేసే కార్యక్రమం చేపట్టానున్నామన్నారు. ఎస్సి, ఎస్టి హ్యాబిటేషన్స్ లో వంద శాతం సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపడతామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డ్వామా పిడి రవికుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో .....

## శక్తి యాప్ అవగాహన సదస్సు కార్యక్రమం



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 04: కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సి పాల్ వి.నారాయణ మూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం శక్తి యాప్ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కళాశాల అమ్మాయిల రక్షణ కోసం, మహిళల రక్షణకోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ యాప్ ను ప్రవేశ పెట్టిందని తెలియచేశారు. ఈ యాప్ లో13 రకాల ముఖ్యమైన సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయని తెలియ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాళ్ళ బూదు గూరు స్టేషన్ కు చెందిన పోలీస్ వి. యు గంధర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న అమ్మాయిలు గాని మహిళలు గానిశక్తి యాప్ లో ఉండే గివ్ ఏ కంప్లైంట్ ద్వారా పోలీసు స్టేషన్ కు వెళ్ళకుండానే ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.కుప్పం స్టేషన్ చెంది న పోలీస్ ఎం. ఉదయ్ కిరణ్ మాట్లాడు తూ ఈ శక్తి యాప్ ద్వారా కొన్ని అనుకోని పరిస్థితులలో అమ్మాయిలు కానీ, మహిళ లు కానీ రాత్రి సమయాలలో ఇంటికి వెళ్ల లేని సందర్భాలలో గమ్య స్థానం నుండి వన్ స్టాప్ సెంటర్ ద్వార ఇంటిగ్రేటెడ్ చేసి వారికి దగ్గర లో ఉన్న గవర్నమెంట్ ఉమెన్స్ సెంటర్ లో వారు సురక్షితంగా చేరుకొనే సదుపాయాన్ని కల్గి ఉండవచ్చు నని తెలిపారు. మహిళ పోలీస్ కవిత మాట్లాడుతూ అమ్మాయిలు,మహిళలు ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు ఈ శక్తి యాప్ లో ఉండే సేఫ్టీ ఫీచర్లు ఎంతోగానో ఉపయోగ పడుతుంది. అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రదీప్ కుమార్,కళాశాల అకాడ మిక్ కో - ఆర్డినేటర్ డాక్టర్ రాజ్యలక్ష్మి ,గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు , విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## పక్కా ప్లాన్ తో సీబీఎన్

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం సహకారం అవసరం. అందుకే గతంలో ఎన్డీఏతో విభేదించి అనేక సార్లు బయటకు వచ్చినప్పటికీ ఈ సారి మాత్రం అలాంటి సాహసానికి దిగే అవకాశాలు కనిపించడం లేదు. రాష్ట్రం ఎటు చూసినా ఇబ్బందుల్లో ఉంది. ఇటు రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు పోలవరం నిర్మాణం పూర్తి చేయాల్సి ఉండటం చంద్రబాబు ప్రధాన లక్ష్యం. ఈ రెండు అంశాలు ఒడ్డున పడాలంటే కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అవసరం. అవసరమైన నిధులతో పాటు రుణాలు కూడా పొందేందుకు కేంద్రం నుంచి సహకారం లభిస్తే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరవచ్చన్నది చంద్రబాబు ఆలోచన. అందుకే కేంద్ర ప్రభుత్వానికి తమతో ఉన్న అవసరాల కంటే తనకు కేంద్రంతో అవసరాలు ఎక్కువని చంద్రబాబు నాయుడుకు తెలియంది కాదు. అందుకే వీలయినంత త్వరగా రాజధాని అమరావతి పనులను ప్రారంభించాలని, అందులోనూ ప్రధాని మోదీ చేత శంకుస్థాపనలు చేయించాలని నిర్ణయించారు. ఇప్పటికే రాజధాని అమరావతి నిర్మాణ పనుల కోసం ప్రపంచ బ్యాంకు నుంచి పదిహేను వేల కోట్ల రూపాయలు, హడ్కో నుంచి పదకొండు వేల కోట్ల రూపాయల నిధులు దాదాపుగా మంజూరయ్యాయి. వీటితో మొదటి దశ పనులను ప్రారంభించేందుకు సిద్ధమవుతుంది చంద్రబాబు సర్కార్. మూడేళ్లలో మొదటి దశ పనులు పూర్తి చేయగలిగితే ఎనభై శాతం అమరావతి విషయంలో విజయం సాధించినట్లేనని చంద్రబాబు భావిస్తున్నారు. ఒకసారి అమరావతి అభివృద్ధి పరంగా ముందుకు వెళితే మిగిలిపోయిన భూములను విక్రయించి రాజధాని అమరావతి కోసం చేసిన రుణాలను సులువుగా తీర్చడమే కాకుండా అధిక ఆదాయాన్ని కూడా పొందవచ్చు. దీని ద్వారా సంపదను పెంచుకోవచ్చని భావిస్తున్నారు. అప్పుడు తాము ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి వీలవుతుంది. అదే చంద్రబాబు అసలు ప్లాన్ గా ఉంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే మూడేళ్లలో ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చడమే కాకుండా కూటమికి మరోసారి విజయం దక్కేందుకు బాటలు వేయవచ్చని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే కేంద్రంతో సయోధ్యతతో మెలుగుతూ, అనుకున్నది రాబట్టుకుంటూ ఈ మూడేళ్ల కాలంలో కొంత అభివృద్ధి, కొన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని భావిస్తున్నారు... మరోవైపు పోలవరం పనులు పరుగులు పెట్టాలన్నా కేంద్ర ప్రభుత్వం సహకారం అవసరం. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేయగలిగితే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రైతులు కూడా తమ పక్షాన నిలబడతారన్న భావనలో ఉన్నారు. అలాగే ఈరోజు జరిగే మంత్రివర్గ సమావేశంలో బనకచర్ల పథకంపై కూడా కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేసి ముందుకు వెళ్లాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు ఆయన ఈరోజు బనకచర్ల ప్రాజెక్టు పై మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఇలా అనేక రకాలుగా చంద్రబాబు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. పార్టీకి మరోసారి విజయం అందించేందుకు ప్రయత్నాలు చంద్రబాబు చేస్తున్నారు.

## సెకండ్ క్యాడర్ పైనే దృష్టంతా..

ఏలూరు : వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు ఇప్పుడు అసలు నాయకులకంటే కొసరు నాయకులే కీలకంగా మారినట్లు కనిపిస్తుంది. పెద్ద పెద్ద నేతలు పార్టీ ఓటమి పాలయిన నాటి నుంచి రోడ్డు మీదకు రావడానికి భయపడుతున్నారు. జగన్ హయాంలో మంత్రి పదవులను పొందిన వారు సయితం పార్టీ ఓడిపోయిన తర్వాత మాత్రం అందుబాటులో లేకుండా పోయారు. గత ఎన్నికల్లోనూ టిక్కెట్లు పొందిన వారిలో కొందరు మాత్రమే యాక్టివ్ గా ఉంటున్నారు. మిగిలిన వారంతా మౌనంగానే ఉంటున్నారు. సీనియర్ నేతలు అని భావించిన వారు సయితం పార్టీ కోసం ముందుకు రాకపోవడంతో వైసీపీ పని ఇక అయిపోయినట్లేనని అందరూ అనుకుంటున్న సమయం వచ్చేసింది. అయితే ఇదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ద్వితీయ శ్రేణి నేతలు బలంగా నిలబడి పదవులను సాధించుకోవడంతో తిరిగి ఫ్యాన్ పార్టీ రైజ్ అవుతుందన్న అంచనాలు వినపడుతున్నాయి. దీంతో పాటు తాము మరోసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా ఈ సారి క్యాడర్ కు పూర్తి బాధ్యతలతో పాటు పదవులను కట్టబెడతానని జగన్ ఇస్తున్న హామీలు వర్క్ అవుట్ అవుతున్నట్లే కనపడుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ క్యాడర్ లో కొంత అసంతృప్తి అయితే నెలకొంది. అధికారంలో ఉన్ననాళ్లు తమను పట్టించుకోకపోవడంతో పాటు ఎమ్మెల్యేలు కూడా పవర్ లో ఉన్నప్పుడు క్యాడర్ ను పూర్తిగా విస్మరించడంతో ఐదేళ్ల పాటు జెండా కూడా పట్టుకోలేదు. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు వాలంటీర్లకే ప్రాధాన్యత ఇచ్చిన జగన్ క్యాడర్ ను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వీర్యం చేశారు. పోలింగ్ కేంద్రాలకు తీసుకు వచ్చి పార్టీకి అనుకూలంగా ఓటు వేయించడంలో కీలక పాత్ర పోషించే క్యాడర్ తో జనానికి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి.

## దేశాభివృద్ధిలో స్వయం సహాయక ......

## పొదుపు సంఘాల కీలక పాత్ర

### మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ

### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు




చిత్తూరు (ఢిల్లీ), చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 04: దేశాభివృద్ధిలో స్వయం సహాయక పొదుపు సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, జాతీయ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు,చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు తెలిపారు. ఈ నేపథ్యంలోనే.. మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పేర్కొ న్నారు.ఢిల్లీ పార్లమెంటులో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు..., శుక్రవారం లోక్ సభలో ప్రశ్నోత్తరా ల సమయంలో స్వయంసహాయక పొదు పు సంఘాలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తు న్న సహాయ సహకారాలు,ఉపాధి అవకాశా లు.., దేశాభివృద్ధిలో స్వయం సహాయక పొదుపు సంఘాలు పోషిస్తున్న కీలకపాత్ర .. గత ఐదేండ్లతో పాటు ఈ సంవ త్సరానికి సంబంధించిన వివరాలను కేంద్ర మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి తోహన్ సాహును అడిగి తెలుసుకునే ప్రయత్నం చేసారు. దీనికి సంబంధిత శాఖ సానుకూలంగా స్పందించడమే కాకుండా .., తాను కోరిన అంశానికి సంబంధించి వివ రాలను కూడా లిఖిత పూర్వకంగా అందజే సినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు మీడియాకు వెల్లడించారు. స్వయం సహాయక పొదుపు సంఘాల మహిళలను అన్ని రకాల ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుంద ని ఆయన తెలియజేశారు. మరీ ముఖ్యం గా ఆంధ్రప్రదేశ్కు అధిక ప్రాధాన్యత ఇస్తూ.. మహిళలను మహరాణులుగా చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. అన్ని రకాల రాణిస్తూ.. నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ.., సమాజంలో తామేంటో రుజువు చేస్తున్న.. స్వయం సహాయక పొదుపు సంఘాల ద్వారా భారత సంస్కృతి, సాంప్రదాయా లను ప్రపంచానికి పరిచయం చేయాలనే ధ్యేయంతో పనిచేస్తోందన్నారు. ఇందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం మహిళల శ్రేయస్సు కోసం సంస్కరణలు తీసుకొచ్చి చేయూతనిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మాన సపుత్రికగా కొనియాడబడుతున్న స్వయం సహాయక పొదుపు సంఘాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత అందరికీ తెలిసిన విషయమని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు..., చంద్రబాబు నాయుడు కలలను సాకారం చేసే దిశగా కేంద్రం ప్రభుత్వం ఈ బడ్జెట్లో కెటాయింపులు జరపడం ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సితారామన్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారాయన.

## డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తుగా .....

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 04: డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు, దళిత వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. అన్నపూర్ణ శారద ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ జీవితం, ఆయన చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలను, ముఖ్యంగా దళిత వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఆయన నిరంతరం పేద ప్రజల కోసం పాటుపడ్డారని, వారి హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు.అనంతరం, విద్యార్థులు బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రను, ఆయన చేసిన సేవలను వివరిస్తూ ప్రసంగాలు చేశారు. ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



## రోడ్ ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన

# కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ మేనేజ్మెంట్, విద్యార్థులు



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 04: కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో బి.టెక్ నాల్గవ సంవత్సరం చదువు చున్న ఈసీఈ విభాగానికి చెందిన విద్యార్థులు పి.లోకేష్ మరియు ఎస్.డి చందు లు ఇటీవల జరిగి న రోడ్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడడం జరిగింది. పి.లోకేష్,ఏఎంసీ హాస్పిటల్ జయనగర్, బెంగళూరులో, ఎస్.డి చందు, మెడిట్రైర్డ్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్, తుముకూరు రోడ్,బెంగళూరులో చేరి వైద్య చికిత్స తీసుకోనుచున్నారు.వీరి వైద్య ఖర్చుల కొరకు సుమారు ఆరు లక్షలవరకు ఖర్చు చేయడం జరిగింది. వీరిని ఆదుకో వడానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ విద్యా ర్థులు,అధ్యాపకులు, కళాశాల మేనేజి మెంట్ కలసి సుమారు 1,70,225 రూపా యలు విరాళంగా సేకరించడం జరిగింది. ఇందులో పి.లోకేష్ కు 1,00,150 రూపా యలు, ఎస్.డి చందు కు 70,105 రూపా యలను విద్యాసంస్థల చైర్మన్ బి.సి నాగ రాజ్,వైస్ చైర్మన్ డా న.సునీల్ రాజ్, విద్యా ర్థుల తల్లిదండ్రులకు చెక్ రూపములో అందజేసి విద్యార్థులు త్వరగా కోలుకొంటా రనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్య క్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. సుధాకరబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. భాస్కరన్,ఆర్ %డ% ఆర్ డైరెక్టర్ డా.జి.ఎన్. కోదండరామయ్య, విభాగాధిపతులు, వీఆర్వో ప్రవీణ్ కుమార్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036